
18 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 24 మార్చి 2025 పేజీలు : 11




# డేంజర్ డీపీ

- అమ్మాయిలూ, మహిళలు బీ.. కేర్ఫుల్
- ఫోటోలను డీపీలు, ప్రొఫైల్ పిక్స్‌గా పెట్టుకుంటే అంతే
- ఫోటోలు ఏం చేసుకుంటారనే ప్రశ్నే వద్దు
- పిల్లల కదలికలపై తల్లిదండ్రులు గమనించాలి : ఏసీపీ బి. శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ మేజర్ న్యూస్ (మార్చి 22) : ఒక్క ఫోటోతో ఎన్నో అలజడులు సృష్టించవచ్చు. ఫొటోలో ఉండేది తమ ముఖమే అయినా క్లిక్ల మీద క్లిక్లతో జీవితాన్ని కలర్ ఫుల్గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. మిగతా 2లో

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- ఆ బాధ్యతను ప్రతి పౌరుడు తీసుకోవాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- రాజేంద్రనగర్‌లో డీసీసీ ఆధ్వర్యంలో జై బాపు – జై భీమ్ –జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం
- జిల్లాకు మంత్రి పదవిని కేటాయించాలి
- అది ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఇవ్వాలి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏకపక్ష తీర్మాణం



రంగారెడ్డి/రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ (మార్చి 24) : రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పక్ష పార్టీల ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరుతో రాజ్యాంగాన్ని అం తం చేసే కుట్ర చేస్తుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటమైనా చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ పరిధిలోని అరాంఘర్‌లో టీయూఎఫ్ఐడీసీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాం గ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు – జై భీమ్ – జై సంవి ధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సీడబ్ల్యూసీ మెంబెర్ వంశీచంద్ రెడ్డి, ఎమ్మె ల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, ఈర్లపల్లి శంకర్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏఐసీసీ ఆదేశాల మేర కు రంగారెడ్డి జిల్లాలో జై బాపు – జై భీమ్ – జై సమ్మిధాన్ అభియాన్ సాన్నాహక సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో అంబేద్కర్‌ను అడుగడుగునా అవమాన పరుస్తూ రాజ్యాంగాని కించపరిచేలా వ్యవ హరిస్తుందని అన్నారు. రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చే యాలని పలుమార్లు డి మాండ్ చేసిన కేంద్ర ప్ర భుత్వం పెడచెవిన పెడు తుందని పేర్కొన్నారు. కొత్త సవరణల పేరుతో బీజేపీ కొత్త రాజ్యాంగాన్ని తీసుకురావడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని, వీరికుట్రలను ఛేదించి రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై మిగతా 2లో

### జిల్లాకు మంత్రి పదవిని ఇవ్వాలి : జిల్లా కాంగ్రెస్ ఏకపక్ష తీర్మాణం

రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవిని ఇవ్వాలని, ఆ పదవిని జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ తీర్మాణించింది. ఈ విషయాన్ని డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి సభా ముఖంగా ప్రతిపాదించగా... జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపార్టీలు, కార్పొరేషన్లకు చెందిన పార్టీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మాణం చేశారు. ఇందుకు స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్... త్వరలోనే రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవిని కేటాయిస్తామని, జిల్లాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 23): నవయుగ కాలనీలో సీసీ కెమెరాలను తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ నవయుగ కాలనీలో సీసీ కెమెరాలను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో

# పదేళ్ల నుండి నీటి సమస్య తీరడం లేదు

- ప్రత్యేక అధికారి జాడలేరు - నిధులు లేవంటున్న ఆర్డబ్ల్యూఎస్ మండల అధికారులు

- అరకొరా నీటితో ఇబ్బంది పడుతున్న సిద్దన్న మడుగు తండా - నీటి సమస్య తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్న తండావాసులు



పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 23):పాలకులు, ప్రభుత్వాలు మారిన తండాల్లో తాగునీటి సమస్య తీరడం లేదు. సుమారు పదేళ్ల నుండి వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల సిద్దన్నమడుగు తండా గిరిజనులు నీరు అందక తహ తహ లాడుతున్నారు. వేసవి కాలం వచ్చిదంటే తండాను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లడం తప్ప మరోమార్గం లేదని అంటున్నారు. పాలకులు మాత్రం నీటి కొరత ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశాలున్న , అధికారులు మాత్రం డబ్బులు లేనిది ఏమి చేయాలని చేతలు ఎత్తేస్తున్నారు. మిగతా 3లో

# కలపకు కాళ్లు..!

- తీరం దాటుతున్న అక్రమ కలప - పల్లెల నుండి పట్టణాలకు తరలి వెళ్తున్న వైనం - పట్టించుకోని సంబంధిత అధికారులు

మండలంలో అక్రమ వ్యాపారం నిలవడం లేదు, రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమాలను నిలువరించేవారు కరువై, పట్టింపు కనుమరుగైపోతుంది. గ్రామాలలో ప్రతిరోజు జరుగుతున్న జీరో దందాపై అధికారులకు సమాచారం అందిన ఆ ఏమవుతుందిలే అన్న చందంగా అటవీశాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారు. కుల్కచర్ల మండలంలో ఉన్న అడవుల నుండి, అనుమతుల పేరుతో వ్యవసాయ పొలాలలో నరికివేతకు గురైన అక్రమ కలప, కుప్పలు, తెప్పలుగా.. నిలువలు కంటికి కనిపించినప్పటికీ, పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. అక్రమ కలపపై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 23)ః మండలంలో అక్రమ వ్యాపారం నిలవడం లేదు, రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమాలను నిలువరించేవారు కరువై, పట్టింపు కనుమరుగైపోతుంది, మిగతా 2లో

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**మొదటిపేజీ తరువాయి...** ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఏఐసీసీ పెద్ద ఎత్తున పాదయాత్రలు చేపట్టబోతుందన్నారు.

***దక్షిణాదిపై కేంద్రం చిన్నచూపు***

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై చిన్న చూపు చూస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ పేరుతో తెలంగాణకు అన్యాయం జరుగుతే ఊరుకునే ప్రసక్తే లేదని చెన్నైలో జరిగిన సమావేశంలో తేల్చి చెప్పడం జరిగిందన్నారు. డీలిమిటేషన్ పేరుతో రాష్ట్రంలో ఎంపీ సీట్లను తగ్గించడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తే తగిన గుణపాఠం చెప్తామని రాష్ట్ర హక్కుల పరిరక్షణ ఏ పోరాటమైన చేయడానికి సిద్ధమని హెచ్చరించారు. డీలిమిటేషన్‌కి తాము వ్యతిరేకమని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని త్వరలోనే నగరంలో బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. కష్టపడిన వారికి కాస్త ఆలస్యమైన తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎవరు కూడా అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ, మున్సిపల్ స్థాయిలో కష్టపడి తమ కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సానం శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సదలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ డీపీ

**మొదటిపేజీ తరువాయి...** తమకు అనుకూలంగా వచ్చిన ఫోటోలను వాట్సాప్ డీపీలుగా, ప్రొఫైల్ పిక్చర్, వాట్సప్ స్టేటస్ లుగా పెట్టుకొని మురిసిపోతారు. కొన్నేళ్ల క్రితం ఫేస్ బుక్ ను విచ్చలవిడిగా వాడేశారు. ఇప్పుడు దాని హవా కాస్త తగ్గడంతో ఇన్స్టాగ్రామ్ కాలం నడుస్తోంది. కేవలం ఫోటోలు, రీల్స్ షేర్ చేయడానికి మాత్రమే అన్నట్టుగా ఉంటుంది ఇన్స్టాగ్రామ్. సోషల్ మీడియాలో ఫోటోలు, వ్యక్తిగత వివరాలు పెట్టడమంటే మన గుట్టును మనమే బజారులో పెట్టడం అన్నమాట. ఫోటోలను చాలామంది చూసి వదిలేస్తే, కొందరు కామెంట్స్, లైక్స్ రూపంలో అభినందిస్తారు. కానీ లక్షల్లో ఒకడుంటాడు వాడే సైబర్ నేరగాడు. మీ అందమైన ఫోటోలే వాడికి ఆదాయ వనరు. ముఖ్యంగా మహిళల ఫోటోలు. ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రస్తుతం అందరూ స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తున్నారు. సోషల్ మీడియాలో బిజీగా ఉంటున్నారు. అయితే చాలా మంది అమ్మాయిలు వాట్సాప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ వంటివి ఉపయోగిస్తున్నారు. వాటికి తమ ఫోటోలనే డీపీలుగా పెట్టుకుంటారు. అదే అనేక సమస్యలకు కారణం అవుతాయి. మహిళలు తమ సోషల్ మీడియా అకౌంట్లకు డీపీలు పెట్టుకోవద్దు. ఆ డీపీలను సైబర్ నేరగాళ్లు డౌన్ లోడ్ చేసి మార్ఫింగ్ చేసి వేధింపులకు దిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కాలేజీ అమ్మాయిలు, మహిళలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిస్తున్నారు. ప్రైవేట్ లోన్ యాప్ ల నిర్వాహకులు లోన్ తీసుకున్న వారి డీపీలను డౌన్ లోడ్ చేసుకుని వాటితో నేరాలకు పాల్పడిన ఘటనలు రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన పలు సంఘటనలు పాఠకులకు తెలిసిన విషయమే. మహిళల, యువతుల ఫోటోలను మార్ఫింగ్ చేసి వాటిని నగ్న చిత్రాలుగా మార్చి బ్లాక్ మెయిలింగ్ చేసిన కేసులను తెలంగాణ పోలీసులు చేదించిన విషయం తెలిసిందే. దీంతో మేడ్చల్ ఏసీపీ సైతం మహిళలు డీపీలు పెట్టుకోవద్దని కోరుతున్నారు.

**ఫోటోలను ఏం చేసుకుంటారనే ప్రశ్నే వద్దు :** ఫోటోలను ఏం చేసుకుంటారనే ప్రశ్నే వద్దు. ఏమైనా చేయోచ్చు. స్కీన్ సేవర్స్, వెబ్ గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, యాడ్స్, మ్యూజిక్ వీడియోల్లో మార్ఫింగ్ వాడటం సర్వ సాధారణం. సినిమాలు, సీరియల్స్ లో మార్ఫింగ్ ని ఎక్కువగా వాడుతుంటారు. ఇలా చేయడానికి పెద్ద ఖర్చు కూడా కాదు. ఇప్పుడిదే మార్ఫింగ్ ఆకతాయిలకు, సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. మార్ఫింగ్ పుణ్యమా అని సెలెబ్రిటీల నుంచి సామాన్యుల వరకు బలైపోతున్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో అమాయకులను చీట్ చేస్తున్నారు. వారి నుంచి డబ్బు దండుకుంటున్నారు. గత కొన్ని నెలల క్రితం ధనరాజ్ అనే యువకుడు దిగిన ఫొటోను అందరిలానే వాట్సాప్ డీపీగా పెట్టుకున్నాడు. ప్రైవేట్ లోన్ నిర్వాహకుల చేతికి అడ్డంగా చిక్కాడు. వాట్సాప్ డీపీ నుంచి ఆ ఫొటోను డౌన్లోడ్ చేసుకున్న సైబర్ కేటుగాళ్లు అందులోని తన ఫొటోను మార్ఫింగ్ చేసి న్యూడ్ ఫొటోగా మార్చారు. ఆ తర్వాత దాన్ని తన భార్య ఫోన్కు పంపారు. తాము అడిగినంత డబ్బు ఇవ్వకపోతే కాంటాక్ట్ లిస్ట్లో ఉన్న వారందరికీ ఈ ఫొటోలు పంపిస్తామని అతడిని బ్లాక్ మెయిల్ చేశారు. దీంతో ఆ వ్యక్తి బిత్తరపోయాడు. తన పరువు పోతుందని భయపడ్డాడు. మరో దారి లేక వారికి డబ్బు పంపాడు. డబ్బు పంపినా కేటుగాళ్ల వేధింపులు ఆగలేదు. ఇంకా డబ్బు పంపాలని డిమాండ్ చేశారు. వారి వేధింపులు భరించలేకపోయిన బాధితుడు పోలీసులను ఆన్లైన్లో ఆశ్రయించాడు. ఇలాంటి ఘటనలు సమాజంలో తరచూ జరుగుతున్నాయి. సమాజంలో గౌరవ స్థానంలో ఉన్న వాళ్లను అశ్లీలంగా అసభ్యంగా చిత్రించడంతో వీటి వల్ల వాళ్ల పరువు గంగలో కలుస్తోంది. పరువు వరకు అయితే పర్లేదు. ఈ మహమ్మారి వల్ల ఇప్పుడేకంగా ప్రాణాలే పోతున్నాయి. ఇదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియా అడ్డాగా పోకిరీలు రెచ్చిపోతున్నారు. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్లతో పాటు వాట్సాప్ ను తమ ఆగడాలకు అవకాశంగా మార్చుకుంటున్నారు. ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్లు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. పోకిరీల చేతుల్లోని స్మార్ట్ ఫోన్స్ అమాయక అమ్మాయిలు, మహిళల పాలిట శాపంగా మారుతున్నాయి. సోషల్ మీడియాలో పెట్టిన ఫొటోలను సైబర్ కేటుగాళ్లు మార్ఫింగ్



చేస్తున్నారు. ఆపై బ్లాక్మెయిలింగ్ కు పాల్పడుతున్నారు. ఈ మార్ఫింగ్ మాయలు కొత్తేమీ కాదు. కాకపోతే టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ యాప్స్ విపరీతంగా అందుబాటులోకి వస్తున్నాయి. దాంతో పని మరింత సులువు అవుతోంది. వాట్సాప్ డీపీ పెట్టినా, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్లలో ఫొటోలు షేర్ చేసినా జాగ్రత్తగా ఉండాల్సిందే. సైబర్ కేటుగాళ్లు చిత్రవిచితంగ్రా మాయలు చేస్తున్నారు.

## పిల్లల కదలికలు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలి

: అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాస్ రెడ్డి




పిల్లల కద లికలపై తల్లి దండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉం డాలి. పిల్లలతో తగిన సమయం కేటాయించక పోవడం, వారు ఏం చేస్తున్నారో గమనించకపోవడం వల్ల ఇలాంటి అనర్థాలకు ఒక కారణం అని చెప్పవచ్చు. పిల్లలు ఏం చేస్తున్నారు...? ఎవరితో స్నేహం చేస్తున్నారు...? వారు ఎలా చదువుతున్నారు...? ఇలా కొన్ని అంశాలపై చెప్పుకుంటూ పోతే ప్రైవేటు లోన్స్ తీసుకోకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.

# కలపకు కాళ్లు..!



**మొదటిపేజీ తరువాయి...** గ్రామాలలో ప్రతిరోజు జరుగుతున్న జీరో దందాపై అధికారులకు సమాచారం అందిన ఆ.... ఏమవుతుందిలే అన్న చందంగా అటవీశాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారు. కుల్కచర్ల మండలంలో ఉన్న అడవుల నుండి, అనుమతుల పేరుతో వ్యవసాయ పోలాలలో నరికివేతకు గురైన అక్రమ కలప, కుప్పలు తెప్పలుగా...నిలువలు కంటికి కనిపించినప్పటికీ, పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న

అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. పట్టపగలే పర్యావరణం పాడవుతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం అర్థం గాక, సమాచారం ఇస్తున్న పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. పల్లెల నుండి పట్టణాలకు తరలి వెళుతున్న అక్రమ కలప లారీలు కళ్ళముందలే "దిలిపోతుంటే అధికారులు తమ వంతు బాధ్యతగా పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది. అధికారులకు పలువురు సమాచారమిచ్చిన నామమాత్రపు పట్టింపులతో వారి సొంత లాభం కోసం సమాచారమిచ్చినట్టు పర స్థితిని మలుచుకొని మామూళ్లతో చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేవు.. ఇప్పటికైనా తమ వంతు బాధ్యతగా అటవీ అధికారులు చర్యలు చేపట్టకపోతే పరిస్థితి తీవ్ర స్థాయికి దిగజారే అవకాశం ఉందని అధికారులు ఇప్పటికైనా పట్టించుకోని అక్రమాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.



తహసిల్దార్ మురళీధర్.

★చెట్ల నరికివేతకు ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదుః మురళీధర్, (తహసిల్దార్ కుల్కచర్ల) చెట్ల నరికివేతకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. మాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ అంశం అటవీ శాఖ పరిధిలోకి వస్తాయి. గ్రామాలలో జరుగుతున్న అక్రమాలపై ఎలాంటి సమాచారం లేదు అనుమతుల పేరుతో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం చేపట్టిన గొప్ప కార్యక్రమం అని ప్రజల్లో ఉన్న కమ్యూనిటీలో విశ్వాసాన్ని పెంచుతాయనీ అన్నారు. సీసీ కెమెరాలు ఉండడంవల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. అదేవిధంగా కాలనీ సమస్యలు కాలనీ స్థానికులతో ఆమె మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలు అభివృద్ధి కొరకై ప్రభుత్వాన్ని ఎదిరించి అయినా సరే నిధులు తీసుకొస్తా అని కాలనీ వాసులు అందరికీ హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ నా మద్దతు కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజల భద్రతను మరింత మెరుగుపరిచే ప్రయత్నాలు అభినందనీయమైనవిన్నీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఫ్లో లీడర్ మాజీ కార్పొరేటర్ సూర్యగంటి అర్జున్, బి ఆర్ ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, నవయుగ కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల నుండి నీటి సమస్య తీరడం లేదు

**మొదటిపేజీ తరువాయి...**



నిర్మించిన మంచినీటి ట్యాంకు.

నీటి కోసం అల్లాడుతున్న తండాల వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదని పలువురు తండా వాసులు మండిపడు తున్నారు.గతంలో కిలో మీటర్ల నుండి ఎడ్ల బండ్ల ద్వార నీరు తెచ్చుకొచ్చేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ నీరు రావడంతో ఎంతో సంతోష పడ్డారు. కాని తండాల్లో పూర్తి స్థాయిలో నీరు అందక పలు వార్డుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయా న్ని పాలకులకు పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. సర్పంచ్‌లు ఉన్న సమయంలో సర్పంచ్ లేదా, పంచాయతి కార్యదర్శికి నీటి గోసను ప్రశ్నించేది.సర్పంచ్‌ల పదవి కాలం ముగియటం, ప్రత్యేకాధికారులను నియమించిన వారు ఎక్కడ ఉంటారో తెలియడం లేదని తండా వాసులు అంటున్నారు.కనీసం ఆర్ డబ్లుఎస్ , పంచాయతి కార్యదర్శికి పిర్యాదు చేస్తే పంచాయతిల్లో చిల్లి గవ్వ డబ్బులు లేనిది ఏమి చేయాలని వారు చేతులు ఎత్తేస్తున్నారు. మండల అధికారులు ఉన్నా, లేకున్న ఒక్కటే అని గిరిజనులు మండి పడుతున్నారు.పెద్దేముల్ మండల సిద్దన్న మడుగుతండా గతంలో తట్టెపల్లి గ్రామ పంచాయతికి ఆనుబంద గ్రామం. కొత్తగా జరిగిన నూతన పంచాయతిల్లో సిద్దన్న మడుగుతండా కొత్తగా ఏర్పడింది. తండాల్లో మొత్తం ఆరు వార్డులు , సుమారు జనాభా 800 , వందకు వంద శాతం గిరిజనులు వ్యవసాయం పై ఆదారపడి జీవిస్తున్నారు.గత పదేళ్ల నుండి ఈ తండా వాసులు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు.తండాల్లో ఏ కార్యక్రమాలు జరిగిన ట్యాంక్‌ల ద్వార నీరు తెచ్చుకోని కార్యక్రమాలు జరుపుకుంటున్నారు. కనీసం మిషన్ భగరీథ నీరు రావడంతో ఎంతో సంతోష పడ్డారు.కాని తండాల్లో పలు వార్డులకు పూర్తి స్థాయిలో నీరు రాకపోవడంతో ప్రతి నిత్యం నానా తంటాలు పడుతున్నారు. వేసవి కాలం వస్తుందంటే భవం దోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని పలు మార్లు సంబందిత అధికారులకు తెలపిన లాభం లేదని చెబుతున్నారు. మండల అధికారులు మాత్రం ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్న సమయంలో తప్ప మిగిత సమయంలో కన్నెత్తి చూడరు. దీంతో పలు వార్డులల్లో వస్తున్న నీటి వద్ద వారు పూర్తి అయిన తరువాత నీరు తెచ్చుకుంటున్నామని , ఓ సమయంలో నాలుగు బిందెల నీరు అందడం లేదని అంటున్నారు.కరెంటు లేని సమయంలో కనీసం బిందెడు నీటి కోసం నానా తంటాలు తప్పడం లేదని అంటున్నారు. ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక నిధులు మంజురు చేసి వెంటనే సిద్దన్న మడుగుతండాల్లో తాగునీరు అందేల చుడాలని తండా వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**★ ప్రతి ఏటా ఇదే సమస్య**

**: రవి నాయక్ ,సిద్దన్న మడుగుతండా**



వేసవి కాలం వస్తుందంటే దడ పుడుతుంది. సుమారు పదేళ్ల నుండి నీటి సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయాన్ని ఆర్‌డబ్లు ఎస్, మండల అధికారులకు పిర్యాదు చేసిన అసలుకే పట్టించుకోరు. గ్రామంలో కార్యక్రమాలు జరిగితే కిలో మీటర్ల నుండి నీరు తెచ్చుకోవలసి వస్తుంది. స్వాతంత్రం వచ్చి 50 ఏళ్లు దాటిన నేటి వరకు సిద్దన్న మడుగు తండాల్లో నీటి సమస్య పరిష్కారం కాదు. ఇప్పటికైన ఉన్నతాధికా రులు వెంటనే స్పందిచి తాత్కలికం కాకుండా శ్వాస్వతంగా నీటి సమస్య లేకుండా చుడాలి.

# 6 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా.. అధికారులు మౌనం..!

**● 30 గుంటల భూమి కబ్జా వెనుక ఓ అధికార పార్టీ సీనియర్ నాయకుడు ● కబ్జా చెర నుండి ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడుతారా..?**

**● ఆ భూమిని దక్కించుకునేందుకు ఓ నాయకుడి విశ్వప్రయత్నాలు ● నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న రెవెన్యూ అధికారులు**



ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ వేసిన దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 17)ః వికారాబాద్ పరిసర ప్రాంతాలలో కబ్జాల పర్వం కొనసాగుతుంది. సుమారు 6 కోట్ల విలువగల ప్రభుత్వ భూమి కబ్జా కొరల్లో కొట్టుమిట్టులాడుతుంది. వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్నెపల్లి రెవెన్యూ పరిది సర్వే నెంః 88లో గల 30 గుంటల ప్రభుత్వ భూమి కబ్జా అయిన విషయం తెలిసిందే. ఈ కబ్జా వికారాబాద్‌లో హాట్ టాపిగా మారింది. ఎక్కడ చూసినా ఇదే కబ్జా గురించి చర్చించుకుంటున్నారు. కోట్ల విలువైన భూమిపై ఓ అధికార పార్టీ సీనియర్ నాయకుడి కన్ను పడడంతో ఆ భూమిని దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆ భూమిలో ఫెన్సింగ్ వేయడంతో పాటు అతను వెనుకుండి కబ్జా వ్యవహారం నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత 10 రోజుల క్రితం కబ్జాను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తరువాత కబ్జా దారుల నండి వివరణ కోసం కొంత సమయం ఇచ్చిన అనంతరం కబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కాని వికారాబాద్ మండల రెవెన్యూ అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తుంది. ఈ కబ్జా వెనుక ముఖ్య రాజకీయ నేతల హస్తం ఉండడంతో అధికారులు కూడా చర్యలు తీసుకునేందుకు వెనుకడుగా వేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో 6 కోట్ల విలువగల ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నప్పటికి అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడుతారా.. లేదా కబ్జా దారులకు సహకరిస్తారా వేచి చూడాల్సిందే.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




పరిగి రూరల్ న్యూస్ (మార్చి 23)ః పరిగి శిశు మందిర్ యస్.యస్.సి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా శిశుమండిర్ స్కూల్ యొక్క ఆనవాయితీ ప్రకారంగా ప్రార్థనతో ప్రారంభించి, వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులలో రత్మాకరం, సుదర్శన్ రెడ్డి,ఆర్. వెంకటరాములు, నర్సింహులు, ఆలురి వెంకటేశం, బాలరాజు, దోమ వెంకటేశ్ మరియు స్థానిక ప్రధానాచార్యులు కె.మల్లేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో40 మంది విద్యార్థులు పాల్గోన్నారు. టాస్క్ ఫోర్స్, పోలీస శాఖ, న్యాయ వాద,ఉపాధ్యాయ, వైద్య వృత్తి, వ్యవసాయ శాఖ, ఇంజనీర్ విభాగం, ఆర్.టి.ఏ,వ్యాపార మొదలగు రంగాలలో స్థిరపడ్డారని తెలియజేయుటకు పాఠశాలతరపున సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, ప్రబంధకారిణీ సభ్యులుమరియు ప్రధానా చార్యులు కార్యక్రమంలో పాల్గొని శుభాశిస్సులుతెలియజేశారు.

## చేపల వేటకు వెళ్లి మృతి చెందిన యువకుడు



మృతి చెందిన నర్సిములు

పరిగి రూరల్ న్యూస్ (మార్చి 23)ః పరిగి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రాగాపురం నర్సింలు (33) చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. ఈ సంఘటన పరిగి ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో చేపల సంఘం సభ్యులైన నర్సిములు, కమ్మరి బాలయ్య, ఏడుల శివకుమార్, తరిగోపుల హనుమంతు, కలిసి చేపలు వేటకు వెళ్లారు. చెరువులో వలలు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది

**● ఎంపీ ఈటల రాజేందర్ ● ముస్లింలతో ఐక్యతకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది: వజ్రేష్ యాదవ్**

**● కీసరలో ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కీసర, మేజర్ న్యూస్ (మార్చి 23)ః పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కీసర మండలంలో ముస్లిం సోదరుల కోసం నిర్వహించిన ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ముస్లింలతో ఐక్యతకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది: వజ్రేష్ యాదవ్**

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెలరోజుల పాటు ఉపవాసాలు పాటిస్తూ మానవీయ విలువలకు పాటుపడుతున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను గౌరవించే రాజకీయ పంథాను అనుసరిస్తుందని, ముస్లిం సోదరులతో ఐక్యతకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.



కీసరలో ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు

ఈ ఇఫ్తార్ విందులో బీజేపీ రూరల్ ప్రధాన కార్యదర్శి తిరుమల రెడ్డి, హాజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్ ముదిన్, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, కీసర గ్రామ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం హర్షాతిరేకాలతో సాగింది.

## ఫ్యూచర్ సిటీ కలపాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరిన జెఏసినాయకులు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి23): మండలంలోని అన్ని గ్రామాలను ,కందుకూర్ మండలంను ఫ్యూచర్ సిటీ కలిపాలని ఆదివారం రంగారెడ్డిజిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబును మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్ఆర్, జెఏసి ఛైర్మన్ ఒత్తుల రఘుపతి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.చేవేళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిలకు జెఏసి నాయకులు వినతిపత్రం అంద జేశారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు కదారి జంగయ్యయాదవ్,దోమ యాదగిరి రెడ్డి, కె జగన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, వట్టేల మల్లేష్ యాదవ్, దత్తు నాయక్ ,నాయకులు మిద్దె సుదర్శన్‌రెడ్డి, సుదర్శన్ యాదవ్,యాధీష్, హన్మగళ్ల చంద్రయ్య,అంగోత్ రాజు నాయక్, కరుణాకర్‌రెడ్డి, మాధవాచారి, రాఘవేందర్‌రెడ్డి,రవికుమార్,ఆంధ్యానాయక్,కంది రమేష్ ,నర్సింహ్మాయాదవ్,కృష్ణా నాయక్, ఆవుల యాదయ్య, నర్సింహ్మా కర్నాటి చంద్రకాంత్ , పాండు నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కోసం పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే..

- లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ను కాంగ్రెస్ అయాయములో నే నిర్మించి తీరుతాం..

- ఏలికట్ట చౌరస్తా నుండి లాల్ పహాడ్ నుండి పర్గి వరకు 4. లైన్ల రోడ్ నిర్మాణం చేస్తానని ఎమ్మెల్యే శంకర్ హామీ



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి. 23): మేము ప్రతిపక్ష హొదాలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ము లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దే నని, అనంతరము చేతికి వచ్చినందుకు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ను ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఆదివారం నాడు మండల పరిధిలోని లాల్ పా హాడు లోని ఎస్ ఎస్. పక్షన్ హల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మండలపరిధిలోని పద్మారం గ్రామ శివారులో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయములో కొంత అయాగ్రమలకు ఇబ్బందులు తలత్తినప్పుడు వారికి నేను అండగా నిలబడి తనని రిజర్వాయర్ నిర్మాణము కోసము హర్నిషలు కృషిచేస్తానని ఆయన అన్నారు. ఈ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణము జరిగితే షాద్ నగర్ తో పాటు పర్గి, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి పాలమూరు, నల్గొండ జిల్లా లకు సైతం సాగునీటికి, తగునిరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది అని ఆయన అన్నారు.%జూఖశ్రీఖఎబతీబ%, రంగారెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల అనుసంధానంగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ను పూర్తిచేస్తామని ఆయన అన్నారు. ఏమైనా ఇబ్బందులు లేకుండా ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యే లాము అందరము రాష్ట్ర నాయకత్వానికి విన్నవిస్తున్నట్లు ఆయన తెలిపారు. మ న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పార్లమెంట్ ఇంఛార్జి చల్లా వంశీ చెందర్ రెడ్డి లాంటి పెద్దలు పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం విషయములో ఎంతో అనుభవంతో రాష్ట్ర నాయకత్వానికి సమాచారం అందిస్తున్నారని ఆయన అన్నారు. గతములో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మించాలని ఎన్నో పరియాయలు ఉద్యమ కారులు ధర్నాలురాస్తారోకోలు చేపట్టినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. చౌదరి గూడెం మండలములోని ఆయా గ్రామాల్లో ఎక్కడ నష్టము వాటిల్లకుండా నిర్మిస్తామని ఆయన తెలిపారు. అలాగే ఉమ్మడి కొందుర్గు మండలము లో కూడా అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. ఇక్కడ కూడా 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మండలము లో స్పోర్ట్ సు, స్టేడియం ఇండస్ట్రియల్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రంపల్లి రాజు, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిమరెడ్డి. మాజీ ఎం పి టి సి సత్యానారాయణరెడ్డి. సింగిల్ విండో చేర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి. తాలూకా బిసిసెల్ అధ్యక్షుడు ఎన్. చెంద్రషేకర్, మాజీ సర్పంచ్ రాపోలు బాలరాజు షాద్ నగర్ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, తుంపల్లు రాంచందర్. పిర్జపూర్ నర్సింహులు. రవిరా ల. రామకృష్ణ. మాజీ సర్పంచ్ శివకుమార్. చెన్నగళ్ళ భాస్కర్. బెక్కె ము శేషిదర్. బేక్కం గిరిధర్ గోపాల్. మాజీ వైస్ చైర్మన్ చేంద్ర బాబు గౌడ్. యజసలి. కావలి బుచ్చయ్య. బి. మల్లయ్య. ప్. యాధయ. మాసు ల సత్యాయా. బుషం రమేశ్. తదితరులు పాల్గొన్నారు.



## మహదేవ్ క్లినిక్ ,ఫార్మసీని ప్రారంభించిన అందెల శ్రీరాములు




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 23):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మహాదేవ్ క్లినిక్, ఫార్మసీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై, ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాదేవ్ క్లినిక్, ఫార్మసీ యాజమాన్య సభ్యులు శ్రీరాములు ని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీరాములు మహాదేవ్ క్లినిక్ ఫార్మసీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు శశివర్ధన్ రెడ్డి, రాంబాబు గౌడ్, ప్రవీణ్ గౌడ్, పవన్ కుమార్, క్లినిక్ యజమాన్యం సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగమే మా ఆనందమయ జీవితానికి సోపానం

**అమరవీరుడైనా భగత్ సింగ్ 94వ వర్ధంతి**



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 23): దేశం కొరకు ప్రాణాలు అర్పించిన అమరులైన యువత ఎంతో ధైర్యాన్నిస్తూ నాడు అమరవీరుల త్యాగమే నెటికి మా ఆనందమయ జీవితానికి సోపానమని సిపిఎం జిల్లా కార్యదర్శి తోపాటు పలువురు నాయకులు కలిసి భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ 94వ వర్ధంతి పురస్కరించుకొని అమరవీరులకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... అమరవీరుల ఆశయాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్, వి. శేఖర్ యాదవ్, కృష్ణమూర్తి, ప్రకాష్ బాబు, యాదయ్య చారి, నిరంజన్, ఆంజనేయులు, సిపిఎం నాయకులు మహిళలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు భగత్ సింగ్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 23):యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోని, ఆయన అడుగుజాడల్లో నడవాలని శ్రీరామ కాలనీ నాయకులు పేర్కొన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు మాట్లాడుతూ. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరి తాళ్ళని ఉయ్యాలగా భావించి ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదీస్తూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులు అని అన్నారు. వారు మరణించిన అనంతరం యువత పెద్ద ఎత్తున బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. దేశం కోసం అమరులైన భగత్ సింగ్, సుక్ దేవ్, రాజ్ గురుల త్యాగనిరీతిని దేశం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. కావున యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ శాంత్ కుమార్, పెబ్బేటి నాగార్జున, బోడ హరికృష్ణ, వాసు బాబు, అప్పం కృష్ణ, ప్రభాకర్, రమేష్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 23) ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయ ధర్మకర్త మాధవ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున శంకరపల్లి మండలంలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ లో ఉదయం 3 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి 20 అడుగుల ద్విముఖ భారీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అక్కడికి వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకుని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. అమ్మవారిని దర్శించుకోవడం వలన భక్తులందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. 8 అంతస్తులో కాళిక అమ్మవారి ఒక్కో అవతారంతో దేవాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. వంద అడుగుల ఎత్తుతో రాజగోపురం నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. అధర్వణ వేదంలో చెప్పిన విధంగా ఆలయ నిర్మాణం ప్రసిద్ధి అని తెలిపారు.

## ఎం.పి. రఘునందన్‌ని కలిసిన నరేందర్‌రెడ్డి



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 23)ః మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి నాయకులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కె. రవికాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డిగ్లాస్, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరును అన్నీ రంగాలలో అభివృద్ధి పరుస్తా...

● ఈ ప్రాంతం అభివృద్ధిలో బాగా వెనుకబడి ఉంది
● గత పాలకుల నిర్లక్ష్యం, స్వార్థంతోనే అభివృద్ధి జరగలేదు
● సీఎం ద్వారా ప్రత్యేక నిధులు తెస్తా ● ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి
● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 23)ః తాండూరు నియోజకవర్గం ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ప్రత్యేక నిధులు రాబట్టి, అభ్గీవృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో ఆదివారం నాడు జరిగిన నియోజకవర్గం స్థాయి ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం, స్వార్థం,అలసత్వం తో ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏ కొద్ది వర్షం పడిన రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతం ప్రజల ఆశీర్వాదం తో 45 రోజుల్లోనే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందుకుగాను ప్రాంతం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తనకు బుగ్గాకారులు అవసరం లేదని, అభివృద్ధికి నిధులు కావాలని సీఎం ను కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తర్వాత తాండూరుకు సీఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. అదే వేగంతో అభివృద్ధి కి శ్రీకారం చుట్టినట్టు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ ప్రాంతం బాగుపడాలి అంటే ముఖ్యంగా విద్యావ్యవస్థ అభివృద్ధి చెందవలసినది అని అందుకు గాను రెండు వందల కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన పేర్కొన్నారు.కోట్లాది రూపాయలతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర పనులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.మునుముందు కూడా అధిక నిధులు రాబట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో గ్రామాలలో పరిస్థితి ఘోరంగా ఉండేదని ఇప్పుడిప్పుడే మెరుగు పడుతున్నదని ఆయన అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి పేద వారిని గుర్తించి ఇల్లు మంజూరు కోసం ఎంపిక చేయాలని, ఇందులో పార్టీ బేధాలు పెట్టుకోకూడదని ఆయన అన్నారు. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గనికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. ఇళ్ల ఎంపికలో కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టి నిర్ణయాలు తీసుకొని ఎంపిక చేయాలని ఆయన పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని మర్చి కేసీఆర్ కుటుంబమే బాగు పడిందని ,అందుకుగాను ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని ఎమెల్యే గుర్తుచేశారు. మునుముందు సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలు రాబోతున్నారని అందుకుగాను పార్టీ శ్రేణులు జాగ్రతగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని 36 వార్డులలో ఆయా వార్డుకు చెందిన నేతలు ముందుండి ఎంపిక లు చేయాలని అధికారులకు కూడా ఆదేశాలు ఇస్తానని ఆయన అన్నారు. యువ వికాసం ద్వారా కూడా నాలుగు లక్షల రూపాయల వరకు ఉపాధి పొందడానికి రుణాలు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. స్వయం సహాయక సంఘాల కు కూడా పూర్వ వైభవం వచ్చిందని ఆయన అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ ద్వారా అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆయన వెల్లడించారు.వచ్చే రెండేళ్లలో తాండూరులో రహదారుల సమస్య ఉండదని,నియోజికవర్గ కేంద్రమైన తాండూరుకు మండల కేంద్రాల నుంచి నాలుగు లైన్ ల రహదారులు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు.తాండూరు టౌన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కాగ్నా నది నుంచి కూడా మంచి నీటి సరఫరా చేపట్టబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్,డీసీసీబీ జిల్లా వైస్ ఛైర్మెన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి,సొసైటీ ఛైర్మెన్ లు సురేందర్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, కోట్పల్లి,బషీరాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు:అంజయ్య,మాధవ్ రెడ్డి,సీనియర్ నేతలు: డాక్టర్ సంపత్ కుమార్, మురళీ కృష్ణ గౌడ్,అజయ్ ప్రసాద్,అబిబ్ లాలా, భీమయ్య, నర్సిరెడ్డి,లొంక నర్సింహులు, నాగప్ప, శ్రీనివాస్ రెడ్డి, మాధవి తోపాటు మాజీ ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత...

● జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డి



సుధాకర్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 23)ఃఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వికారాబాద్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవచింతల కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనందం, ఆలయ అర్చకులు పాండు శర్మ, దశరథం పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు భగత్ సింగ్...

● మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ● ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



మేడిపల్లి,మేజర్న్యూస్(మార్చ్ 23)ఃవిప్లవ వీరుడు భగత్ సింగ్ అని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. ఈ మేరకు మేడిపల్లి మండల పరిధిలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరానగర్ చౌరస్తా లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపరాజు అధ్యక్షతన వహించగా రచ్చ కిషన్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు ప్రఖ్యాత ఉద్యమకారుడని,ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరుస్తూ,విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన గొప్ప నేతగా,హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ పార్టీ స్థాపక సమితిలో ఆయన పాత్ర అమోఘమని అన్నారు.భారత్ లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేపట్టి యుక్త వయసులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను చదివిన భగత్ సింగ్ సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడని అనేక విప్లవాత్మక సంస్థలలో అతడు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె ప్రమీల, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి దండు రమేష్,మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు బి ఐలయ్య, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, కనకయ్య, ది మదర్, తమన్నా, జ్యోతి, రమతార ,నర్సమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల వర్గీకరణ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం...

● ఫలించిన మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం..
● బీసీలకు 42% రిజర్వేషన్ అభినందనీయం...
● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు
● అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య




అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య తదితరులు.

మేడిపల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 23)ఃమాదిగల వర్గీకరణ బిల్లు చారిత్రాత్మక నిర్ణయమని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 318వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్, మాదిగల ఏబిసిడి వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని, సుమారు 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాట ఫలితమే నేడు వర్గీకరణ బిల్లు ఆమోదమని,ఎన్ని అడ్డంకులు వచ్చిన ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రత్మకమ ని తెలంగాణ రాష్ట్ర మాదిగ జాతి మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. అదేవిధంగా జనాభాలో అత్యధిక శాతం ఉండే బీసీలు వెనుకబడుతున్నారని ముఖ్యమంత్రి ఏ రాష్ట్రము కేటాయించని విధంగా 42 % శాతం రిజర్వేషన్ కల్పించడం సాహసోపేతమైన నిర్ణయం అని అన్నారు. ఈ బిల్లులు ఆమోదం పొందడంలో కృషి చేసిన ఎస్సీ మాదిగ నేతలకు మంత్రుల కు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భూరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు,చిల్ల అంజయ్య గరుగుల యాకయ్య,వై శీను,యేసు రాజు,సవరపు బయన్న,కంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శప్రాయుడు భగత్‌సింగ్

● సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

కొడంగల్, మార్చి 23 (మేజర్‌న్యూస్): భారత స్వాతంత్రోద్యమ నిప్పు కణిక, స్ఫూర్తి కిరణం భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని సీపీఐ కొడంగల్ నియోజకవర్గ బాధ్యులు ఎండీ.మహమూద్ అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి 23 ఏళ్ల వయసులోనే ఉరిశిక్షకు గురైన అమరవీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. విప్లవం వర్ధిల్లాలి నినాదంతో బ్రిటిషు వారికి వ్యతిరేకంగా పోరాడిన భగత్‌సింగ్, తాను మరణిస్తే వేలమంది భగత్‌సింగ్‌లు పుట్టుకొస్తాన్న ధైర్యశాలి అని గుర్తు చేశారు. నేటి యువత భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్, మూతుల రాజు, మల్లప్ప, యువజన సంఘం నాయకులు ఎండీ. ముస్తఫా, లక్ష్మణ్, ఎండీ.ఖలీల్, శ్రావణ్, రాజు, భీములు, అనిల్‌కుమార్, బిచ్చప్ప, శేఖర్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# పారాయణంతో చిన్నారులకు జ్ఞానం పెరుగుతుంది....

● ఏకల్ పాఠశాల సంచ్ ప్రముక్ బాస్కర్

● ప్రతి ఆదివారం పెద్దేముల్ హన్‌మాన్ దేవాలయంలో చాలీసా పారాయణం



పెద్దేముల్ ఆంజనేయ స్వామి దేవాలయంలో పారాయణం చదివిస్తున్న ఏకల్ పాఠశాల సంచ్ ప్రముక్ బాస్కర్.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 23): పారాయణంలో చిన్నారులకు జ్ఞానం పెరుగుతుందని ఏకల్ పాఠశాల సంచ్ ప్రముక్ బాస్కర్ అన్నారు. చిన్నారి బాలబాలికలల్లో భక్తి భావాలను అభివృద్ధి చేయాలనే అక్ష్యంతో విశ్వహిందు పరిషత్ ఏకల్ విద్యాలయ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హన్‌మాన్ చాలీసా పారాయణం నేర్పించడం జరుగుతుందని హన్‌మాన్ దేవాలయ భక్తులు తెలియచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పారాయణం చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. దీంతో భక్తితో పాటు జ్ఞానం, మంచి ఆలోచన బావాలు పెరుగుతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సనాతన భారతీయ సంసృతిలో భాగమైన రామాయణం, భారతం, మహాభారతం భగవద్గీత తదితర పవిత్ర గ్రంధాలపై అవగాహణ కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బాల్య ధశ నుండే నైతిక, మానవీయ,భక్తి, సేవ భావాలను నేర్పడం వలన పిల్లలు మంచి బాటల్లో సాగుతూ జీవితంలో మంచి బావాలతో పాటు దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. పిల్లలకు ఇలాంటి కార్యక్రమాల వలన భాషపై పట్టు ఉచ్చార ణలో స్పష్టత ఏర్పడుతుందని పలువురు తెలియచేశారు. అంతేగాకుండా చదువు ల పట్ల కూడ శ్రద్ధ కలుగుతుందన్నారు. అందుకే పెద్దేముల్ మండలంలోని ఆంజ నేయ దేవాలయంలో గత నాలుగు వారాల నుండి హన్‌మాన్‌చాలీసా పారయణం నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గోన్ని ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పురోహితు లు గురాచారీ పంతులు, రీటైడ్ ప్రధానోపాధ్యాయులు పూరుగూర్తి మోహన్‌రెడ్డి, నరేష్‌రెడి (దొర్డ), సార విద్యాసాగర్, వడ్ల వీరప్ప, దాసరి నర్సిములు, వడ్ల రాములు , నల్ల రంగారెడ్డి , నల్ల వెంకటరెడ్డి, నల్ల శ్రీనివాస్‌రెడ్డి, సార ఆశోక్ ,వడ్ల వేధంతో పాటు చిన్నారులు తదితరులు పాల్గోన్నారు.



# 'విద్య'తోనే ఉజ్వల భవిష్యత్

## ఘనంగా శ్రీ నేతాజీ విద్యాభవన్ వార్షికోత్సవం



పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ తదితరులు

కొడంగల్, మార్చి 23 (మేజర్ న్యూస్): విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ ఉన్నత స్థానాలను చేరుకోవాలని కొడంగల్ మండల మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షు డు నందారం ప్రశాంత్, న్యాయవాది బస్వరాజ్, ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి మోహన్, కృష్ణగౌడ్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మం చి విజయాలు సాధించాలన్నారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ మణిమాలరెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ అన్నీ రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహిం చేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో చదువుల్లో అగ్రభాగాన నిలుపుతూ సైన్స్, క్రీడా, సాంస్కృతిక, మహనీయుల, పర్వదినాల నిర్వాహణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతు ందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ, కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి వివరించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు కళా ప్రదర్శనలు, నృత్యాలు చేసి వీక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులతో డైరెక్టర్ మణిమాలరెడ్డి, కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి

# నాకు బుగ్గ కారు వద్దు తాండూరు అభివృద్దే ముద్దు

● పరోక్షంగా చురకలు పెట్టిన ఎమ్మెల్యే బుయ్యాని



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 23)ః తాండూరు పట్టణ సమీపంలోని కొడంగల్ రోడ్ మార్గంలో గల ఎస్ విఆర్ గార్డెన్‌లో ఆదివారం నాడు తాండూరు నియోజక వర్గం స్థాయి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ధూమ్ ధామ్‌గా సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో తాండూరు ప్రాతం అభివృద్ధి, పార్టీ కోసం పార్టీ శ్రేణులు చేయవల్సిన కృషి, తదితర అంశాలగురించి ఎమ్మెల్యే సుదీర్ఘాంగా మాట్లాడారు. రాష్టంలో కొడంగల్ సెగ్మెంట్ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిలో తాండూరు కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కొన్ని పరోక్షంగా చురకలు పెట్టారు. నాకు బుగ్గ కారు అవసరం లేదు తాండూరు అభివృద్దే ముఖ్యం అని సీఎం రేవంత్ రెడ్డి తో చెప్పను అని పేర్కొన్నారు. ఈ బుగ్గ కారు చురక... పరోక్షంగా ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారని అక్కడ ఉన్న వారు గుస గుసలు అనుకోవడం కొస మెరుపు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 23)ః

ఆనాటి స్కూల్ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ 2004?05 విద్యావర్షానికి చెందిన పూర్వ విద్యార్థులు అలియాబాద్ గ్రామ ఉన్నత పాఠశాల తరపున శనివారం తూము కుంట పరిధిలోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పాత స్నేహాలను పునరుజ్జీవింపజేస్తూ, పాటలు పాడుతూ, ఆటల్లో పాల్గొంటూ అందరూ ఉత్సాహంగా మిలమిలలాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అప్పటి అధ్యాపక బృందం కూడా పాల్గొని విద్యార్థులతో జ్ఞాపకాల్ని పంచుకున్నా రు. అధ్యాపకులకు పూలమాలలు, శాలువాలు కప్పి, మెమెంటోలు అందిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. తమను మంచి మార్గంలో నడిపించిన గురువుల సహకారమే తమ జీవిత విజయాలకు పునాదిగా నిలిచిందని వారు భావోద్వేగంగా చెప్పారు. "పిల్లల భవిష్యత్తు కోసం అప్పట్లో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చినా, ఇప్పుడు అందరి పురోగతిని చూసి గర్వంగా ఉంది," అని ఉపాధ్యాయులు స్పందించారు. ప్రతి సంవత్సరం కలుసుకునేలా నిర్ణయం తీసుకుంటూ, భావోద్వేగభరితంగా కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మి, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



రాములుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 23) : పేదలకు అధునాతన వైద్య సేవలు పొందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌కు చెందిన మాజీ సర్పంచ్ పి.రాములుకు ఎమ్మెల్యే తన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రి కాశయ్య కురుమ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.28,500 చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుం దని అన్నారు. పేదలు మెరుగైన వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

## ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 23): యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణవి బేకరి-ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా వ్యాపారాల అవకాశాలు ఒడిసిపట్టుకోవడం ద్వారా యువత సొంత కాళ్లపై నిలబడి నలుగురికి ఉపాధి కల్పించవచ్చున్నారు. ప్రారంభంలో ధనార్జనే ధ్యేయంగా కాకుండా వినియోగదారుల మనసులు చూరగొనేలా రుచికరమైన వంటకాలను ఆహార పదార్థలను అందించడం ద్వారా గొప్ప సంస్థగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బొడుప్పల్ అధ్యక్షులు మహేష్, నాయకులు భాస్కర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండలంలో పలుచోట్ల భారీ వర్షాలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 23)ఃకుల్కచర్ల మండలంలో అదివారం మధ్యాహ్నాం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. దాదాపు అరగంట పాటు కురిసిన వర్షానికి ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జనాలు లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. భారీ వర్షంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా ఉన్న వేసవి తాపానికి వర్షం పడడంతో వాతావరణం కాస్త చల్లబడింది.

# 100 శాతం పన్ను వసూలు కష్టమే..!

**● ఇప్పటి వరకు 75 శాతం వసూళ్లు ● నెలాఖరు వరకు 85 శాతం వరకు వసూళ్లు చేసే అవకాశం..! ● గత సంవత్సరం కంటే ఈ సారి పన్ను వసూలల్లో వెనుకబడిన వికారాబాద్ మున్సిపల్ ● ఈ ఆర్థిక సంవత్సరం 4.47 కోట్లు టార్గెట్ ● ఇప్పటి వరకు 3.46 కోట్లు వసూలు.. మిగిలింది 1 కోటి 15 లక్షలు ● సమయం వారం రోజులు మాత్రమే.. ● టార్గెట్ రీచ్ అయ్యేందుకు మున్సిపల్ అధికారుల ప్రయత్నం.**



వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 22)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పన్ను వసూళ్లు కొనసాగుతుంది. ఈ పన్ను వసూళ్లకు కేవలం వారం రోజులే సమయం ఉండడంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వందకు వంద శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయాల్సి ఉంది. ఈ నెలాఖరుతో పన్నుల వసూలును పూర్తి చేయాల్సి ఉండగా మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్, రెవెన్యూ సెక్షన్ అధికారులు, బిల్ కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి త్వరితగతిన పన్నుల శాతం పెంచేందుకు కృషి చేస్తున్నారు. కొన్ని వార్డులలో బిల్‌కలెక్టర్లతో పాటు ఆర్ఓ, ఆర్ఐలు స్వయంగా బిల్ కలెక్షన్‌కు వెళ్లి ఆస్తి పన్నులు వసూలు చేస్తున్నారు.

**ఇప్పటి వరకు 75 శాతం వసూళ్లుః**

వికారాబాద్ మున్సిపల్‌లో ఇప్పటి వరకు 75 శాతం ట్యాక్స్ వసూళ్లు చేశారు. మరో వారం రోజులు సమయం ఉండగా దాదాపు 85 శాతానికి రీచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం 4.47 కోట్ల పన్ను వసూళ్లు చేయాల్సి ఉండగా అందులో 3.46 కోట్లు వసూళ్లు చేశారు. మిగిలిన 1 కోటి 15 లక్షలు వసూళ్లు చేయాల్సి ఉంది. ఇందులో 15123 కమర్శియల్, నాన్ కమర్శియల్ భవనాలు ఉండగా 10944 భవన యజమానులు పన్ను చెల్లించారు. మిగితా 4179 భవన నిర్వహకులు చెల్లించాల్సి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుకు కేవలం వారం రోజుల సమయమే ఉండడంతో మున్సిపల్ అధికారులు పన్ను వసూళ్లకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.



ఆస్తి పన్నులను వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు.

**గత సంవత్సరం కంటే తక్కువే...**

గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ సారి వికారాబాద్ మున్సిపల్ ఆస్తి పన్నుల వసూలు తగ్గిందనే చెప్పవచ్చు. గతంలో 95 శాతంపైగా పన్ను వసూలు కావడంతో మున్సిపల్ ప్రథమ స్థానంలో నిలిచింది. అందుకు గాను అప్పటి రెవెన్యూ అధికారులకు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, గత కమీషనర్‌లు సన్మానాలు చేసి అభినందించారు. కాని ఈ సారి మాత్రం గత సంవత్సరం కంటే తక్కువ వసూలు చేసే అవకాశం ఉండడంతో మున్సిపల్ వెనకబడే అవకాశం ఉంది.

**అధికారులను నిలదీస్తున్న ప్రజలు**

వికారాబాద్ మున్సిపల్ అనేక సమస్యలతో కొట్టుమిట్టులాడుతున్న విషయం అందరికి తెలిసిందే. ఇనాళ్లు మున్సిపల్‌ను పాలించిన ప్రజా ప్రతినిధులు ప్రజలు ఆశించిన అభివృద్ధి చేయకపోవడంతో ప్రజలు నిరాశలో ఉన్నారు. దీంతో ట్యాక్స్ వసూలకు వెళ్లిన అధికారులను వివిధ వార్డుల ప్రజలు మున్సిపల్ అభివృద్ధిపై ప్రశ్నిస్తున్నారు. తమ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని తమ ఎందుకు ట్యాక్స్ చెల్లించాలని అధికారులను నిలదీస్తున్నారు. దీంతో అధికారులు వారికి నచ్చచెప్పి పన్నులు వసూలు చేస్తున్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి

**● మూగజీవుల దాహర్తిని తీర్చడంలో ఫారెస్ట్ అధికారులు విఫలం**

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 23)ః మూగజీవుల దాహర్తిని తీర్చడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమవుతున్నట్లు తెలుస్తుంది. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లికి కూత వేటి దూరంలో ఉన్నటువంటి ఫారెస్ట్ అడవి ప్రాంతంలో వేసవి కాలంలో మూగజీవుల దాహర్తిని తీర్చేందుకు ఫారెస్ట్ అధికారులు నీటి తోట్లు ఏర్పాటు చేశారు. కానీ నీటి తొట్లలో సరిపడేంత నేటిని నిల్వ చేయకపోవడంతో జింకలు గ్రామాలకు అనుకుని ఉన్న చెరువు దగ్గరకు వస్తున్నాయి. దీంతో జింకలను పసి గట్టి కుక్కలు వెంటాడుతున్నాయి. ఆదివారం సుమారు 20 కుక్కలు జింకపై దాడి చేశాయి. దీంతో జింకకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు జింకను తీసుకొని దోమ ప్రభుత్వాసుపత్రికి వెళుతుండగా మార్గ మధ్యలో చనిపోయింది. దీంతో ఫారెస్ట్ అధికారులు జింకను తిమ్మాయపల్లి ఫారెస్ట్ లో గొయ్యి తీసిపూడ్చారు. ఫారెస్ట్ అధికారి భీమ్లాను వివరణ కోరగా ఈ పరిధి తనది కాదని ఓం ప్రకాష్ అందుబాటులో లేనందున తనకు సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్లి జింకను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా మార్గ మధ్యలో చనిపోయిందని తెలిపారు. ఇది ఇలా ఉండగా ఫారెస్టు అధికారులపై స్థానికులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ నీటి తోటిలో సరిపడ్డ నీరు ఏర్పాటు చేయకపోవడంతో జింకలు ఫారెస్టు బయటికి వస్తున్నాయని తెలుపుతున్నారు. అంతేకాకుండా ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యానికి జింకలు మృతి చెందడం జరుగుతుందన్నారు. గతంలో ఇలాంటి ఘటనలు చాలా జరిగినప్పటికి ఫారెస్టు అధికారుల తీరు మార్చుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి వన్య ప్రాణులను కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కుక్కల దాడిలో మృతి చెందిన జింక

# నూతన ఆసుపత్రి ప్రారంభానికి మోక్షమెప్పుడు..?

**● 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయి 8 నెలలైన ప్రారంభానికి నోచుకోని వైనం ● అధికారుల అలసత్వమా.. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా...!**




వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 23)ః వికారాబాద్ రాజీవ్ నగర్ కాలనీ ముందు నిర్మించిన 100 పడకల ఆసుపత్రి ఇంకా వినియోగంలోకి రాలేదు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి దాదాపు 8 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆసుపత్రిని ప్రారంభించకపోవడం గమనార్హం. పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్న విషయం తెలిసిందే. దీంతో పాటు మెడికల్ కళాశాల వైద్యులు, కళాశాల యాజమాన్యం కూడా ఏరియా ఆసుపత్రిలోనే ఉండడంతో అక్కడ స్థలం సరిపోక అనేక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ప్రతి రోజు ఆసుపత్రికి వందలాద మంది చికిత్స కోసం రావడంతో అక్కడ సరైన సదుపాయాలు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే వివిధ డిపార్ట్‌మెంట్‌లకు సంబందించిన 4 నుండి 5 మంది డాక్టర్లు ఒకే రూంలో రోగులకు ఓపీ చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రోగులు ఏ డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స చేయించుకోవాలో తెలియక సతమతమౌతున్నారు. కొత్త ఆసుపత్రిని ప్రారంభిస్తే అక్కడ ఒక్కోక్క విభాగ డాక్టర్లకు ఒక్కో రూమ్ కేటాయించే ఆస్కారం ఉండడంతో ప్రజలు అక్కడ సులభంగా వైద్య చికిత్సలు చేసుకునే అవకాశం ఉన్నప్పటికి దానిని వాడుకలోకి తీసుకరాకపోవడం విడ్డూరం. అంతేకాకుండా పాత ఆసుపత్రిలో గర్భిణీలకు బెడ్లు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘనలు ఎన్నో ఉన్నాయి. ప్రజలు ఇన్ని సమస్యలు ఎదుర్కొంటునప్పటికి ప్రారంభానికి సిద్దంగా ఉన్న నూతన ఆసుపత్రిని ప్రారంభించకపోవడం ఏంటని అధికారులపై, ప్రజా ప్రతినిధులపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఆసుపత్రిని వాడుకలోకి తెచ్చి రోగులకు చికిత్స సులభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 23)ః ఆ మల్లన్న స్వామి దయతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని నరేంద ర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మణికొండ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి నాయకులతో కలిసి ఘనంగా పూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.సిద్దప్ప, బి. రవికాంత్‌రెడ్డి, రాజేః, బి. శివకుమార్, సతీష్‌కుమార్, డి. బాబు పెంటారెడ్డి, కాశీనాథ్ పద్మారావు, రాజురెడ్డి, బి. లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## పాఠశాలలో ఐమాస్ట్ లైట్స్ ఏర్పాటు



కందుకూరులో ఐమాస్ట్ లైట్స్ ప్రారంభిస్తున్న నాయకులు

కందుకూరు,మేజర్ న్యూస్ (మార్చి 23): అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కరమే మార్గంగా ముందుకెళ్తుంది. ఆదివారం కందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చొరవతో 8 లక్షలతో గ్రామ శాఖ అధ్యక్షుడు గాదే కుమార్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నాలుగు ఐమాస్ట్ లైట్స్ స్థంబాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుంద్ర సుధాకర్‌రెడ్డి,గ్రామ యూత్ అధ్యక్షుడు గడల అనల్, కందాడి శ్రీశైలం, ఎడ్ల నర్సింహ, ఎగ్గిడి జగదీష్, బూత్ అధ్యక్షుడు ఎడ్ల కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రోడ్లపైన గురుకుల విద్యార్థులు



అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న విద్యార్థులను హాస్టల్లో అప్పజెప్పిన స్థానికులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 23) : మండల కేంద్రం శివారులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల విద్యార్థులు అర్ధరాత్రి రోడ్లపై తిరగడంతో స్థానికులు గమనించి హాస్టల్‌లో అప్పజెప్పారు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకుంది. విద్యార్థులు హాస్టల్‌లో రాత్రి భోజనం తరువాత బయటకు పంపించరు. పాఠశాల సెక్యూరిటి ఉన్నప్పటికి విద్యార్థులు అర్ధరాత్రి రోడ్లపైన ఎందుకు వెళ్ళాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది. ఆ సమయంలో ఏమైనా ప్రమాదం జరిగిన మరి ఏ సంఘటనలు ఎదురైనా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంది. దీనిపై హాస్టల్ అధికారులు స్పందించి బయటకు వెళ్ళిన విద్యార్థుల వివరాలు సేకరించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొందుర్గు శివారులో ఉన్న హాస్టల్ విద్యార్థులు రోడ్లపై తిరగడానికి పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## శామీర్ పేటలో కేటీఆర్‌కు ఘన స్వాగతం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 23)ః బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్‌లో నిర్వహిస్తు న్న విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొ నేందుకు హైదరాబాద్ నుండి బయలుదేరిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు శామీర్ పేటలో ఘన స్వాగతం లభించింది. శామీర్ పేటలోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద కేటీఆర్ కాన్వాయ్‌ను ఆపి, భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అభివాదం తెలిపారు. స్థానిక నాయకులు, యువత, మహిళా విభాగం ప్రతినిధులు ఊరూరా జెండాలతో, బ్యానర్లతో కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు.

# శంకర్ యాదవ్ నివాసంలో వైభవంగా అధ్యాత్మిక పారాయణం

- పూజలో పాల్గొన్న శంకర్ యాదవ్ దంపతులు
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు, పలువురు

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 23)ః తాండూరు పట్టణానికి చెందిన రియలెస్టేట్ వ్యాపారి, శ్రీ సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత ఐన శంకర్ యాదవ్ నివాసంలో ఆదివారం నాడు ఆధ్యాత్మిక పారాయణం వైభవంగా నిర్వహించారు. శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక పరిషత్,గీత సద్సంగా సేవాసమితి సభ్యుల సమక్షంలో శ్రీ మద్భగావ గీత,అఖండ పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమనగల్లుకు చెందిన శ్రీ రామదూత ఆశ్రయం సంస్థాపకులు శ్రీశ్రీ శివానంద స్వామి, తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఘనంగా సాగింది.శంకర్ యాదవ్, తన సతీమణి ఐన చంద్రకళ తోపాటు తండ్రి హనుమయ్య, తల్లి, కుటుంబ సభ్యులు ఈ అఖండ పారాయణం తో కూర్చొని ప్రత్యేక పూజలు చేసి, హోమం, యజ్ఞాలు నిర్వహించారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయ లక్ష్మి, సీనియర్ జర్నలిస్టులు :వేణుగోపాల్ రెడ్డి, రాంచందర్ (సూర్య), శాంతు, వెంకట్ రాంరెడ్డి తోపాటు శంకర్ యాదవ్ మిత్రబృందం ఐన రాములు యాదవ్, రాజ్ కుమార్, వినోద్ కుమార్, మనోహర్ యాదవ్, ప్రేమ్ రాజ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులు సరైన ప్రిప రేషన్‌తో ఉంటూ పరీక్ష లకు సిద్ధంగా ఉండాలి

- సాధిస్తాం అన్నా దౌర్యంతో ముందుకు సాగాలి
- ఆర్‌బిఓఎల్ సంస్థ ఎండీ సరళ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మా ర్చి 23)ః విద్యార్థులు తగిన ప్రిప రేషన్ తో ఉంటూ అన్నీ సాధిస్తాం అన్నా దీ మాతో ముందుకు సాగుతూ పరీక్ష లకు సిద్ధం కావాలి అని ఆర్‌బిఓఎల్ ప్యాక్టరీ మేనిజింగ్ డైరెక్టర్ శ్రీమతి సరళ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు పట్టుదలతో ఉంటే అన్నీ సాదించా వచ్చు అని ఆమె పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని హిందూ దార్మిక పరిషత్ ఆధ్వర్యంలో చెప్పట్టిన ఉచిత ఎఫ్ సెట్ శిక్షణ తరగతులను బాస్యం కళాశాలలో ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రాతతో ఉంటూ చదువు కోవాలి అని అన్నారు పట్టుదలతో చదువు కొని ఉన్నత స్థాయి కి ఎదుగాలి అని అన్నారు. హిందూ దార్మిక పరిషత్ వారు ఉచిత కోచింగ్ ఇవ్వడం అభినందనీయం అని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాస్యం కళాశాల వారు సరళ శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ దార్మిక పరిషత్ ప్రతినిధులు బస్వారాజ్, నరేందర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సరళ రెడ్డి ని సన్మానం చేస్తున్న దృశ్యం

# మనం ఆర్యవైశ్యులం రాజకీయంగా ఎదుగుదాం..

- కీసరలో విజయవంతమైన జిల్లా ఆర్యవైశ్య మొదటి మహాసభ

కీసర,మేజర్ న్యూస్(మార్చి 23)ఃమేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి కార్యవర్గ సమావేశం కీసరలో విజయవంతమైంది. అధికారం మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షులు కీసర బెలిదె రమేష్ గుప్త అధ్యక్షతన కీసరగుట్ట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రంలో గల కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సత్రం శాశ్వత గౌరవాధ్యక్షులు చింతా బాలయ్య గుప్త హాజరయ్యారు. సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజంలోని నిరుపేదలకు ప్రభుత్వం తరుపున రావలసిన అన్ని సదుపాయాలు సక్రమంగా అందేలా కృషి చేస్తూ వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వేశ్యుల సత్తా చాటే విధంగా రాజకీయంగా ఎదడానికి ప్రోత్సహిస్తూ వారు ఏ పార్టీలో ఉన్నానరే వారి గెలుపు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేస్తూ సహాయ సహకారాలు అందించుకోవాలని ఆకాంక్షిచారు. అలాగే భవిష్యత్తులో మరిన్నో గొప్ప కార్యక్రమాలను నిర్వహించి సమాజంలోని అన్ని వర్గాల వారికి ఆదర్శంగా ఉండాలని తీర్మానం చేయడం జరిగింది. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లి శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి శ్రీ బచ్చు నాగేష్ కుమార్ గుప్త, కోశాధికారి శ్రీ బల్లి శ్రీధర్ గుప్తతో పాటుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ,మహిళా విభాగం ,యువజన విభాగం మరియు జిల్లాలోని 14 మండలాల కార్యవర్గ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# వైభవంగా శ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం


స్వామి వారికి ఒడిబియ్యం సమర్పిస్తున్న సుధీర్ రెడ్డి దంపతులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 23) : పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలో శ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం మత్రోచ్ఛరణ మధ్య వైభవంగా జరిగింది. ఈ కాళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలు సతీసమేతంగా దర్శించుకోని స్వామివారికి పట్టు వస్త్రాలు ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, నాయకులు బద్దం కుమార్, కొరుబోతు చంద్రమౌళి, మోహన్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి.


కీసరలో మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 164వ వారం జ్ఞానమాల వైభవంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా కీసర బీఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు ఎర్రోల సాయిలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు....

కీసర మేజర్ న్యూస్(మార్చి 23):

# షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు

- మతోన్మాద శక్తులను ఓడించడమే నిజమైన నివాళిః ఏఐవైఎఫ్ నేతలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 23)ః భారత స్వాతంత్ర్య పోరాటంలో అసమాన పాత్ర పోషించిన విప్లవ యోధుడు షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని రాంపల్లి భగత్ సింగ్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బేగ్, కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, “భగత్ సింగ్ చేసిన త్యాగాలు యావత్ భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. కేవలం 12 ఏళ్ల వయసులో ఉద్యమంలో అడుగుపెట్టి, 23 ఏళ్లకే ప్రాణత్యాగం చేసి, దేశ యువతకు ఆదర్శంగా నిలిచిన వీరుడు భగత్ సింగ్,” అని పేర్కొన్నారు. వారి వెంట ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, నాయకులు గిరి బాబు, రాజ్ కుమార్, సందీప్, అలాగే ఏఐఎస్ఎఫ్ నేతలు ఏడే. సతీష్ కుమార్, కలా సతీష్, మహేష్ బాబు, రవి, గిరి తదితరులు పాల్గొన్నారు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లను 1931 మార్చి 23న ఉరిశిక్షకు గురిచేసిన దినాన్నే వర్ధంతిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో పెరుగుతున్న మత తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే భగత్ సింగ్‌కు నేటితరం ఇవ్వగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.


# మారథాన్‌లో విజేతలుగా సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అభినందించిన ప్రముఖులు




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 23): ఎస్ఏపీ ఇండియా, ఎడ్యూనెట్ ఫౌండేషన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సంయుక్తంగా నిర్వహించిన కోడ్ ఉన్నతి ఇన్నోవేషన్ మారథాన్‌లో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సంస్కృతి విద్యార్థులు టాప్-10లో నిలువగా మరో బృందం గ్రాండ్ విజేతగా నిలిచింది. సీనియర్ టెక్నికల్ మేనేజర్ చంద్రిక మోహన్‌బాబు పర్యవేక్షణలో విద్యార్థులు భార్గవి, నవీన్, భాను, చందర్, స్టాలిన్, శివసాయి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దయాగ్నస్టిక్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. ఇది కృత్రిమ మేధస్సును ఉపయోగించి ఆరోగ్య సమస్యలపై ముందస్తు నిర్ధారణ చేస్తుంది. విద్యార్థులు సిరి ప్రశాంతి, రమ్య, పూజ వీడియోల విషయాన్ని ఆటోమెటిక్‌గా సంగ్రహించే ఆవిష్కరణను రూపొందించి టాప్-10లో నిలిచారు. ముఖ్యఅతిథులుగా కళాశాల ఇన్నొవేషన్ విభాగాధిపతి అరుణ్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి డాక్టర్ జయేష్‌రంజన్ ప్రశంసాపత్రాలను అందజేశారు. సంస్కృతి విద్యాసంస్థల డైరక్టర్ డా.మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జానకీరాములు, ప్లేస్‌మెంట్ హెడ్ నీలమ్‌సింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మేధావుల మద్దతుతో మండలిలో బీజేపీకి మెరుగైన స్థానం

● ఉపాధ్యాయుల విశ్వాసాన్ని గెలుచుకున్న మల్కా కొమురయ్యకు ఏనుగు సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 23)ః ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య విజయం సాధించిన సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ముప్పావు వంతు భూభాగంలో, 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన ఉపాధ్యాయులు బీజేపీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజలు బీజేపీ పట్ల ఉన్న ఆశాభావం స్పష్టమవుతోందన్నారు. శాసనమండలి వంటి చట్టసభల్లో ఉపాధ్యాయుల వాణిని వినిపించేందుకు మల్క కొమురయ్య విద్యా రంగం నుంచి ప్రజాసేవలోకి రావడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. వ్యక్తిత్వం, వినయం, సామాజిక చైతన్యం కలసిన అరుదైన వ్యక్తి కొమురయ్య అంటూ ప్రశంసించారు. ఈ ఫలితాలు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూడా మల్క కొమురయ్య ని కలిసి అభినందనలు తెలిపారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామీణ రహదారులకు మహర్దశ

● ముమ్మరంగా సీసీ రోడ్ల ప్రారంభించిన పిఏసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి ● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితోనే గ్రామీణ పల్లెలతోనే అభివృద్ధి సాధ్యం



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 23)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో రూ 10లక్షలతో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగనుంది ఇప్పటికీ మారుమూల గ్రామాలు,రహదారులు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన రహదారులతో పాటు గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లోనూ ప్రతీ వార్డులో,వీధుల్లో సీసీరోడ్లు వేసేందుకు ప్రభుత్వాలు నిర్ణయించాయి.యాలాల పిఏసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి జుంటుపల్లి గ్రామస్థుల కాంగ్రెస్ సినియర్ నాయకులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు,తాండూరు బుయ్యాని మనోహర్ రెడ్డితోనే పల్లెలు అభివృద్ధి సాధ్యమని అన్నారు,మట్టిరోడ్లను సీసీరోడ్లుగా అభివృద్ధి చేసేందుకు ఎన్ఆర్జీఎస్ కింద పెద్ద మొత్తంలో జుంటుపల్లికి నిధులు మంజూరయ్యాయి.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నర్సిరెడ్డి, మహిపాల్, వెంకట్, సురేష్ ఎల్లప్ప, రామచందర్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రుద్రాభిషేకం – కొత్త కార్యవర్గానికి శ్రీకారం

● వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ – నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



శామిర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 23)ః శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి శామిర్పేట్ మండల బ్రాహ్మణ సంఘం తరపున జగ్గన్ గూడలోని శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించబడింది. ఈ లోకకల్యాణార్థ ఆధ్యాత్మిక కార్యక్రమానికి బ్రాహ్మణులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ మహాదేవుని కృపకు పాత్రులయ్యారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం, పరిషత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి తారకమవుతుందని ఆశలు కలిగిస్తున్న ఈ నూతన కమిటీకి విశేష స్వాగతం లభిస్తోంది.

**ఎన్నికైన నూతన కమిటీ:**

అధ్యక్షుడు:నందగిరి ఉపేందర్ రావు శర్మ (లక్ష్మాపూర్)

ప్రధాన కార్యదర్శి:కొల్తూరు ఉపేందర్ రావు శర్మ

ఉపాధ్యక్షుడు:పారునంది దిలీప్ శర్మ

సహాయ కార్యదర్శి:రాజనాల శ్రీధర్ శర్మ

కోశాధికారి:గణపతి శివకుమార్ శర్మ

కార్యవర్గ సభ్యులు:గట్టు మృత్యుంజయ శర్మ, త్రిగుళ్ళ సంతోష్ శర్మ,గడియారం రామకృష్ణ శర్మ,రామరాజు శ్రీకాంత్ శర్మ,వేదాటి పని కుమార్ శర్మ. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నందగిరి ఉపేందర్ శర్మ మాట్లాడుతూ.. బ్రాహ్మణ సమాజ అభ్యున్నతే మా ధ్యేయం. అహర్నిశలు శ్రమించి, సమాజాన్ని సుస్థిరంగా ముందుకు నడిపించేందుకు మా కార్యవర్గం కట్టుబడి ఉంటుంది అని హామీ ఇచ్చారు.పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాద వితరణ నిర్వహించగా, అందులో పాల్గొన్నవారు ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయారు.

# తాండూరులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

● ఇఫ్తార్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక

●ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 23)ః ఇఫ్తార్ విందు ఆత్మీయ త, మత సా మ ర స్యానికి ప్రతీక అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్ లో ఆదివారం నాడు తాను ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉప వాసలు, దీక్ష లు చెప్పట్టిన ముస్లిం సోదరులకు విశేష్ చెప్పి వారికి ఫలహారాలు తినిపించి దీక్ష విడి పించారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, నేతలు రవి గౌడ్, బాల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, హబీబ్ లాల, మసూద్, తదితరులు ఎల్గొన్నారు.



# ఆన్లైన్ బెట్టింగ్‌లకు బానిస కావొద్దు

● మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

● నమ్ముకున్న కుటుంబాన్ని రోడ్డున పడేయొద్దు

● బెట్టింగ్ ఆడే వారిపై స్టేషన్లో ఫిర్యాదు చేయండి



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 23) : ఆన్లైన్ బెట్టింగ్ లకు బానిసై ప్రాణాలు తీసుకోవద్దని మేడ్చల్ పురపాలక సంగం మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ మహేష్ కురుమ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు వ్యసనపరులై, బెట్టింగ్ లు పెట్టి ఆ అప్పులు చెల్లించలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని దీంతో వారిని నమ్ముకున్న కుటుంబాన్ని రోడ్డున పడేస్తున్నారన్నారు. ఈజీగా డబ్బులు సంపాదించేందుకు కొందరు క్రికెట్ బెట్టింగ్ కు యువత మొగ్గు చూపుతున్నరన్నారు. రసవత్తరంగా సాగే క్రికెట్ మ్యాచ్ లను చూసి ఎంజాయ్ చేయాలి కానీ ఆన్లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్లకండని కోరారు. ఆత్మహత్యలు మాని ధైర్యంగా బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు ముందు కు రావాలని ఎవరైనా బెట్టింగ్ ఆడితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కౌడే మహేష్ కురుమ తెలిపారు.

## దిర్సంపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో

# భగత్ సింగ్ 94 వ వర్ధంతి



దోమ, మేజర్న్యూస్ (మార్చి 23)ః దోమ మండలపరిధిలో ని దిర్సంపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల సిపిఎం నాయకులు హెచ్ సత్తయ్య, రఘురాం, దిర్సం పల్లి సిపిఎం శాఖ కార్యదర్శి మహిపాల్ రెడ్డి నాయకులు సత్యయ్య, చెన్న రెడ్డి, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

కోట్ పల్లి మేజర్ న్యూస్ మార్చి 23: తాగిన మైకంలో ఉరివేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కోట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన బోయి ని అశోక్ (33), కు సుమారు పది సం. ల క్రితం నవనీతతో వివాహం జరిగింది. వారికి ఒక కొడుకు ఆదిత్య సంతానము కలదు. వివాహం అయిన కొద్ది రోజుల నుండి మృతుడు తాగుడుకు బానిస అయ్యి, ఇంతకు ముందు రెండు, మూడు సార్లు కూడా తాగిన మైకంలో సూసైడ్ చేసుకుకోవడానికి ప్రయత్నించాడు. రెండు రోజుల క్రితం బార్య తన తల్లి గారి ఇంటికి వెళ్ళటంతో మృతుడు ఒక్కడే ఇంట్లో ఉండి శనివారం రాత్రి దూలానికి తాగిన మైకంలో చీరతో ఊరి వేసుకొని చనిపోయాడని, మృతుడు భార్య నవనీత పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# తాగునీటి బోరు మరమ్మత్తు..తీరిన సమస్య




కొడంగల్, మార్చి 23 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామ ఎస్సీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు టీ.భీములు తన సొంత నిధులతో బోరు మోటార్‌కు మరమ్మత్తు చేయించి పరిష్కరించారు. కాలనీలో తాగునీటి సమస్య నెలకొందని, సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరగా స్పందించిన ఆయన ఆదివారం తన సొంత నిధులతో బోరు మోటార్‌కు మరమ్మత్తు చేయించారు. తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్యకర్త కృషిని గుర్తించని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం

- పార్టీకి విశేషంగా సేవలందించి ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందిన సీనియర్ కార్యకర్త గోపనబోయిన బాలనందం
- పార్టీకి సేవలు అందించిన గుర్తించని గ్రామ, మండల నాయకత్వం
- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలకు కనీస సమాచారం స్థానిక నాయకత్వం
- తెలుగుదేశం పార్టీ జెండాను పరిచయం చేసిన వ్యక్తి గోపనబోయిన బాలనందం

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 23) : మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గోపనబోయిన బాలనందం ఇటీవల క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ గత మంగళవారం మృతి చెందారు. కాగా ఆయన బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి గత 15 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేశారు. కాగా ఇటీవల ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించారు. అయినప్పటికీ ఆయన సేవలను గ్రామ, మండల నాయకత్వం ఎందుకు గుర్తించడం లేదని కుటుంబ సభ్యులు పత్రికాముఖంగా ప్రశ్నిస్తున్నారు. కనీస సమాచారం మండల అధ్యక్షుడికి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ఇవ్వకపోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి క్రియాశీలమైన కార్యకర్తగా పనిచేస్తూ 2018లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గెలిపించడంలో విశేషంగా కృషి చేశారు. అదే విధంగా 2019లో జరిగిన పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కొరకు అప్పటి పూడూరు మాజీ సర్పంచ్ నలబాపని నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ బాబు యాదవ్‌లతో కలసి అహర్నిశలు శ్రమించారు. ఇటీవల 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మాజీ మంత్రి మల్లారెడ్డి గెలుపునకు కష్టపడి పనిచేశారు. ప్రస్తుతం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ గ్రామ, మండల నాయకత్వం గోపనబోయిన బాలనందం పార్టీకి చేసిన సేవలను గుర్తించి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.


గోపనబోయిన బాలనందం

**పార్టీ జెండాను పరిచయం చేసిన వ్యక్తి గోపనబోయిన బాలనందం :**
ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్టంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1982లో పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రారంభించిన అనంతరం మొట్టమొదటిసారి పూడూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి గ్రామానికి పార్టీని పరిచయం చేసిన వ్యక్తిగా గ్రామంలో మంచి పేరుంది.

**గోపనబోయిన బాలనందం తుళ్ల దేవేందర్ గౌడ్ కు వీర విధేయుడు :**
గోపనబోయిన బాలనందం మాజీ హెూంశాఖమంత్రి తుళ్ల దేవేందర్ గౌడ్ కి వీర విధేయుడు. మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేస్తూ ఉమ్మడి రాష్ట్ర హెూంమంత్రిగా పనిచేసిన తుళ్ల దేవేందర్ గౌడ్ ఎన్నికల్లో సైతం గోపనబోయిన బాలనందం అత్యంత క్రియాశీలమైన కార్యకర్తగా పనిచేశారు.

# చీర్యాల 1999-2000 బ్యాచ్ స్నేహ సమ్మేళనం

## 25 వసంతాల తర్వాత మళ్లీ కలుసుకున్న మిత్రబృందం



కీసర, మేజర్ న్యూస్, (మార్చి 23):జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చీర్యాల పదవ తరగతి 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని ఓ అందమైన జ్ఞాపకంగా మార్చుకున్నారు. ఆదివారం నాడు యాదగిరి పల్లి నుండి తిమ్మాయిపల్లి వెళ్లే మార్గంలోని శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్ వేదికగా, ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సమ్మేళనానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు, పూర్వ తెలుగు పండిట్ సరళ, గణిత మాస్టారు ప్రభాకర్ రావులు ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థుల జీవితాల్లో తమ పాత్రను గుర్తుచేసుకుంటూ స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. పాత జ్ఞాపకాలు, నవ్వులు, కౌగిళ్ళతో కళకళలాడిన ఈ సమావేశం పాఠశాల రోజుల మధురానుభూతులను తిరిగి తీసుకొచ్చింది. చిన్ననాటి స్నేహాలు, ఆప్యాయతలు, గురువుల జ్ఞాపకాలు ప్రతి ఒక్కరిలో ఆనంద అలజడి రేపాయి. స్నేహ బంధాలను పునరుద్ధరించడమే కాకుండా, భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలను కలసికట్టుగా చేపట్టేందుకు సంకల్పం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవం అందరికీ చిరస్మరణీయంగా నిలిచిందని వారు భావితరాలకు ఈ స్నేహ బంధం ఉదాహరణ కావాలని ఆశించారు.

# మరవలేని నేత సదస్మరామి వైస్ ఎంపీపీ రామరావు దేశ్ ముఖ్ : ప్రథమ వర్ధంతి



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 23)ః మండలం పరిధిలో జుంటుపల్లి గ్రామనికి చెందిన దివంగత యాలాల వైస్ ఎంపీపీ రామారావు ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మరువలేని నేతను మరోసారి స్మరించుకుంటూ అభిమానులు వర్ధంతి కార్యక్రమానికి తరలివచ్చారు. ఆయన వర్ధంతికి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చేర్మెన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి రాష్ట్ర బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీశైల్ రెడ్డి,జడ్పీ వైస్ బైండ్ల విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ ఖమ్మం ఎస్పీ మధుసూదన్ రావు,యాలాల బీసీ లక్ష్మణచారి,తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి రుణమాఫి చేయాలని బీఆర్ఎస్ నాయకుల నిరసన



నవాబ్ మేజర్ న్యూస్ (మార్చి 23)ః రైతులకు పూర్తి స్థాయి రుణమాఫి చేయాలని బిఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం లింగంపల్లి గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. మాట తప్పే మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించాలన్నారు. మండల పరిధిలోని రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరిస్తున్నామని వారి బాధలను పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా సీఎంకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు జగన్ రెడ్డి రైతు సంఘం జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,శాంతి కుమార్ నవాబు పేట్ మండల మహిళా అధ్యక్షురాలు రాణి గౌడ్, మండల రైతు కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగ్యాడా మల్లేశం, బస్సు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మండల ప్రచార కార్యదర్శి ఆర్ రెడ్డి మల్లేశం, లింగంపల్లి గ్రామ అధ్యక్షులు కంటి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు తమ వాటా కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలి

- యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య యాదవ్


ఎన్నికైన యాదవ సంఘం గ్రామ కమిటీతో జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్యయాదవ్

బొంరాస్‌పేట్, మార్చి 23 (మేజర్‌న్యూస్): యాదవులు కలిసికట్టుగా జనాభా దామాషా ప్రకారం తమ వాటా కోసం పోరాటం చేయాలని యాదవ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం దుద్యాల మండలంలోని లగచర్లలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రాములు, ఉపాధ్యక్షులుగా మహేశ్, రాజు, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా రమేశ్, శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా క్రిష్ణయ్య, సలహాదారులుగా భాస్కర్, శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాఘవేందర్‌యాదవ్, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ్‌యాదవ్, మండల అధ్యక్షుడు కె.నర్సిములుయాదవ్, యాదగిరి పటేల్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, ఉపాధ్యక్షులు నర్సిములు యాదవ్, ప్రభాకర్‌యాదవ్, అనంతయ్య యాదవ్, కోశాధికారి హనుమంతు యాదవ్, కిష్టప్పయాదవ్, రమేశ్ యాదవ్, హనుమంతు యాదవ్, బాల్‌రాజ్‌యాదవ్, నర్సిములుయాదవ్, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

# వనజా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు

- శ్రీ వేదాద్రి నగర్ కాలనీలో ఘనంగా నిర్వహణ



కీసర, మేజర్ న్యూస్(మార్చి,23): దమ్మాయిగూడ మున్సిపాలిటి 8వ వార్డు శ్రీ వేదాద్రి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల భాస్కర్ ఆధ్వర్యంలో, వనజా హాస్పిటల్ (డా. ఏ.ఎస్. రావు నగర్) వారు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ సంపనబోలు స్వప్న హరి గౌడ్ , సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు హరి గౌడ్ హాజరయ్యారు. క్యాంపులో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్, దంత సమస్యలు, కంటి పరీక్షలు చేయించుకున్నారు. వనజా హాస్పిటల్ వైద్యబృందం మరియు సిబ్బంది సేవలందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రవీణ్, గోపి, చందు, అజయ్, మంజుల, ప్రతిభ, దీప, రమ్య, లక్ష్మి, విజయ, సాత్విక, సరిత, బాలమణి తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 23)ః సైబర్‌నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పోలీస్ కళాబృందంచే నస్కల్ గ్రామంలో అశోక్ బృందం వారు అవగాహన కల్పించారు. డ్రగ్స్ ,మరియు గంజాయి, సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రంలో పరిగి ఎస్ఐ 2 నాగేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్, పరిగి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జి రత్నం, మండల ఉపాధ్యక్షులు ఆనందం, మాజీ ఎంపీటీసీ సంపూర్ణ వెంకటేష్,మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ , గ్రామ అధ్యక్షులు శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ ,మరియు అంజయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.